

19 వ వసంతంలోకి ...

సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శనివారం 15 నవంబర్ 2025 : పేజీలు 8


## రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన

# బాధ్యత మనందరిపై ఉంది

- అక్రమంగా ఇసుక రవాణా చేసే వాహనాలను సీజ్ చేయండి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- రోడ్డు ప్రమాదాల నివారణ పై సమీక్ష సమావేశం




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 14):**
రోడ్డు ప్రమాదాలు నివారించి ప్రజల ప్రాణాలు కాపాడవలసిన బాధ్యత మన అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తగు జాగ్రత్త చర్యలను చేపట్టాలన్నారు.
జాతీయ రహదారులపై అధిక సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయని వీటిని నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసు, రవాణా, జాతీయ రహదారులు తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో ప్రమాద స్తలాలను గుర్తించి ప్రమాదాలు జరగకుండా రోడ్లకు ఇరువైపుల పొదలు తొలగించడం, స్పీడ్ బ్రేకర్లు, సూచిక



మిగతా 2లో

## మీ డబ్బు.. మీ హక్కును

# ప్రజల్లోకి తీసుకెళ్లండి

- బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని సొమ్ము తిరగి పొందే అవకాశం
- జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్




**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 14) :** వివిధ బ్యాంకుల్లో లావాదేవీలు జరగని బ్యాంకు ఖాతాల్లోని సొమ్మును తిరిగి పొందేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మీ డబ్బు, మీ హక్కు అనే థీమ్‌తో అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్ల పరిష్కారంపై జిల్లా స్థాయి అవగాహన, క్యాంపెయన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను బ్యాంకు అధికారులు పరిశీలించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, 2025 అక్టోబర్ 1వ తేది నుంచి డిసెంబర్ 31వ తేది వరకు మీ డబ్బు, మీహక్కు అనే ట్యాగ్‌లైన్‌తో ఆర్థిక రంగంలో క్లెయిమ్ చేయని ఆస్తుల పరిష్కారం కోసం జాతీయ స్థాయి ప్రచారం జరుగుతుందన్నారు. క్లెయిమ్ చేయని బ్యాంకు డిపాజిట్లు, వాటాలు, డివిడెంట్‌లు, మ్యాచువల్ ఫండ్‌లు, బీమా

మిగతా 2లో

## నేడు జరుగనున్న జాతీయ లోక్-అదాలత్‌ను

# సద్వినియోగం చేసుకోండి

- రాజీ మార్గమే.. రాజ మార్గం...!
- రాజీపడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీ పడవచ్చు
- జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 14):** నేడు జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్విని యోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్షణికావేశంలో చేసిన తప్పులను సరిదిద్దుకో వాడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి

మిగతా 2లో

# విర్ర వీగితే.. కర్రు కాల్చి వాత పెట్టారు

- రెండు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు చెంపపెట్టు
- వాస్తవాలు గ్రహించి ప్రజలు ఓటేశారు
- రానున్న స్థానికంలో మూడో దెబ్బకు సిద్దంగా ఉండండి
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 14):**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకు లు విర్రవీగి నోటికొచ్చినట్లు మాట్లాడితే అందుకు ప్రతి ఫలంగా ప్రజలు ఓటు వేసి

మిగతా 2లో



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## మీ డబ్బు.. మీ హక్కును ప్రజల్లోకి తీసుకెళ్లండి

*మొదటిపేజీ తరువాయి...*

ఆదాయాలు తదితర వాటిని క్లెయిమ్ చేసుకునేందుకు వీలు కల్పించడం జరిగిందన్నారు. ఎస్‌బిఐ డీజీఎం ప్రియవ్రత మిశ్రా మాట్లాడుతూ క్లెయిమ్ చేయని డిపాజిట్లు, పెట్టుబడులు వాటి చట్టబద్ధమైన యజమానులకు తిరిగి ఇవ్వడతాయని, మీ డబ్బు, మీహక్కు కార్యక్రమాన్ని ప్రచారం చేసేందుకు లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ, ఏజీఎం పద్మజరాణి మాట్లాడుతూ క్లెయిమ్ చేయని డిపాజిట్లు, బీమా పాలసీలు, షేర్లు వంటి ఆర్థిక ఆస్తులను ప్రజలు సులభంగా తిరిగి పొందేందుకు మీ డబ్బు, మీ హక్కు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం సుశీల్‌కుమార్, జిల్లా అధికారులు సురేష్ మోహన్, శ్రీలక్ష్మీ, రామారావు, ఉష, బ్యాంకు అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## నేడు జరుగనున్న జాతీయ లోక్-అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

*మొదటిపేజీ తరువాయి...*

అవకాశం, అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని అన్నారు. జిల్లా వ్యాప్తంగా నమోదైన, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న, రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీపడేలా లోక్ అదాలత్ దోహదపడుతుందని,నేడు జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కక్షిదారులకు సూచించారు. రాజీ పడదగిన కేసులు, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితం సంబంధిత కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి కేసుల్లో ఇరువర్గాల సమ్మతితో రాజీకి కుదుర్చుకోవడానికి అవకాశం ఉంటుంది అన్నారు. సైబర్ నేరాలకు సంభందించి, బాధితులు కోల్పోయిన డబ్బులు త్వరగా భాదితులకు అందే విధంగా చూడాలని, 25 వేల రూపాయల కంటే తక్కువ డబ్బు కోల్పోయిన కేసులలో లోక్-అదాలత్ ద్వారా ఫిర్యాదు చేసుకొని, ఎఫ్ఐఆర్ లేకుండానే రీఫండ్ ప్రక్రియా చేసుకోవచ్చని అన్నారు. జాతీయ లోక్ అదాలత్ విజయవంతం అయ్యేలా అధికారుల నుండి కానిస్టేబుల్ వరకు ప్రతి ఒక్కరు భాధ్యత యుతంగా వ్యవహరించి, రాజీ పడదగిన అన్ని కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీపడేలా చూడాలన్నారు. జాతీయ లోక్-అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం జరుగుతుందని అవగాహన కల్పించాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన
# బాధ్యత మనందరిపై ఉంది

*మొదటిపేజీ తరువాయి...*

బోర్డులను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదే విధంగా అవసరమున్న ప్రాంతాల్లో బ్లిక్కర్ లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వాహనాల్లో మోతాదుకు మించి సామాగ్రిని తీసుకువెళ్ళే వాహనాలపై దృష్టి సారించాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఆటోలలో కూడా డ్రైవర్ ఇరు ప్రక్కల కూర్చుని ప్రయాణం చేస్తున్నారని అటువంటి వారికి అవగాహన కల్పించి ఇలాంటి ప్రయాణాలు జరుగకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇసుక అక్రమ రవాణా జరుగకుండా చూడాలని అధికారులకు సూచించారు. అక్రమ రవాణా జరిపే వాహనాలను సీజ్ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పెట్రోల్ బంకుల్లో కనీస మౌలిక వసతులైన టాయిలెట్లు, త్రాగునీరు, గాలి మిషన్లు తప్పనిసరిగా ఉండేలా యాజమాన్యాలకు నోటీసులు ఇవ్వాలని సంబంధిత అధికారికి కలెక్టర్ సూచించారు. జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కె.నారాయణ రెడ్డి మాట్లాడుతూ... జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ ధరించని వారికి అవగాహన కల్పిస్తూనే ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశం లో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, అదనపు ఎస్పీ రాములు నాయక్, జిల్లా రవాణా అధికారి వెంకట్ రెడ్డి, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లు ఉమేష్, శ్రీధర్ రెడ్డి, జిల్లా అటవీ అధికారి జ్ఞానేశ్వర్, డిఎంహెచ్ఓ స్వర్ణ కుమారి లతోపాటు డిఎస్పీలు, ఎక్సైజ్ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# విర్ర వీగితే.. కర్రు కాల్చి వాట పెట్టారు





*మొదటిపేజీ తరువాయి...*

వారికి కర్రు కాల్చి వాత పెట్టారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విమర్శించారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా మాజీ ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాదించడం పట్ల ఆయన కార్యకర్తలు, నాయకులతో పాటు స్థానిక జర్నలిస్టులకు స్వీట్లు తినిపించి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత జరిగిన కంటోన్మెంట్, జూబ్లీహిల్ స రెండు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాదించారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చే స్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోతుందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన కారణంగా రాష్ట్ర ఖజానాపై ఎంత భారం ఉన్నప్పటికి ప్రజలకు అందాల్సిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం టంచన్‌గా అందిస్తూ వారి మనసును చూరగొందన్నారు. 10 ఏళ్లుగా రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి చేయని అవినీతి అక్రమాలు లేవన్నారు. వారు చేసిన పనికి ప్రజలు ఓటు ద్వారా సమాదానం చెప్పి అధికారానికి దూరం చే శారన్నారు. కాంగ్రెస్ పాలనను చూసి జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అవాకులు చవాకులు మాట్లాడారని గుర్తుచేశారు. రాజకీయ విలువలు లేకుండా వారు మాట్లాడిన దానికి ప్రజలు తగిన శాస్తి చేశారన్నారు. రాష్ట్రంలో జరిగిన రెండు ఉప ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్ పార్టీకి చెంపదెబ్బ వంటివని, మరికొన్ని రోజుల్లో జరగబోమే స్థానిక ఎన్నికల్లోనూ గ్రామాల్లోని ప్రజలు మూడోసారి వారికి చెంపదెబ్బ రుచి చూపించేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు చేసిన తప్పులకు జైలుపాలయ్యేది ఖాయమేనని, అంతకు ముందే ప్రజాస్వామ్య బద్దంగా ప్రజలు ఓటుద్వారా వారికి మరోసారి బుద్ధి చెప్పారని ఎద్దేవా చేశారు. అలీబాబా నలబై దొంగల మాదిరిగా కల్వకుంట్ల కుటుంబం పచ్చి రౌడీలతో కలసి బీఆర్ ఎస్ పార్టీ నడిపిస్తుందన్నారు. చేసిన పాపానికి కవిత రూపంలో కూడా కల్వకుంట్ల కుటుంబ నాశనం జరగవచ్చని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం క్యాంపు కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే కార్యకర్తలు, నాయకులతో కలసి టపాసులు పేల్చి స ం బ ు ం ా ల ు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్, అగ్గనూరి విశ్వం, బాల్‌రాజ్‌గౌడ్, రఘు నాయక్, చెన్నయ్య, భస్వం, శ్రీకాంత్ రెడ్డి, మహకమద్ ఇబ్రాహిం, శ్రీను నాయక్, పురుషోత్తం రెడ్డి, హరినాథ్ రెడ్డి, జగదీశ్వరప్ప, జంగ నర్సింహ్మ యాదవ్, సుదర్శన్ గౌడ్, చిల్కమర్రి రవీందర్ రె డ్డి, మాజీ ఎంపిటిసిలు కృష్ణ, కావలి శ్రీశైలం, జాంగారి రవి, బాబా, వీర్లపల్లి అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



క్యాంపు కార్యాలయ ఆవరణలో కార్యకర్తలతో కలసి ఎమ్మెల్యే సంబురాలు

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ జయభేరి

### మేడ్చల్ జిల్లావ్యాప్తంగా శ్రేణుల సంబరాలు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్, (నవంబర్, 14):** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ శ్రేణులలో ఆనందోత్సవాలు జోరుగా కొనసాగాయి. మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని మండలాల్లో బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచుకుంటూ భారీ ఎత్తున సంబరాలు నిర్వహించారు. గ్రామ, మండల, మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుల సమన్వయంతో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయాన్ని తమదిగాచేసుకున్నారు.

మేడ్చల్, శామీర్‌పేట్, మూడు చింతలపల్లి, కీసర, ఘట్‌కేసర్, మేడిపల్లి మండలాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు, అభిమానులు ఉత్సాహంగా చేరి నవీన్ యాదవ్ విజయం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఓటర్లు కాంగ్రెస్ హస్తానికి ఘన మద్దతు అందించడం ఈ విజయానికి ప్రధాన కారణమని నేతలు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకుడు నక్కా ప్రభాకర్ గౌడ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డినవీన్ యాదవ్‌ను అభినందిస్తూ పార్టీ శ్రేణుల సమిష్టి కృషికి ఈ విజయాన్ని అంకితం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అంచనాలను నెరవేర్చుతూ ముందుకు సాగుతున్నందుకు ఈ విజయం నిదర్శనమని పేర్కొన్నారు. మేడ్చల్ లోని జిల్లా పార్టీ కార్యాలయం వద్ద జరిగిన సంబరాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివశంకర్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్లు కౌడే మహేష్ కురుమ, జాకట దేవరాజ్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్, గరిశల సురేందర్ ముదిరాజ్, గోమారం రమణా రెడ్డి, ఎర్రవల్లి విఘ్నేష్వర్ రెడ్డి, లవంగు రాకేష్ వంజరి, నాగరాజు గౌడ్, గుండ శ్రీధర్ కురుమ, సంజీవరావు, బర్ల సంతోష్ ముదిరాజ్, దుబ్బ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.




# చెరువులో పడి మహిళా మృతి






**బొంరాస్ పేట్ మేజర్ న్యూస్ (శుక్రవారం 14)** చెరువులో పడి మహిళ మృతి,చెందిన ఘటన మండల కేంద్రంలోని బురాన్ పూర్ వెళ్లే రోడ్డు పక్కన ఉన్న జోగుకుంటలో పడి మహిళా మృతి చెందిందని ఘటన చోటుచేసుకుంది.అటువైపు పశువుల మేతకు వెళ్ళినా కాపరులు, మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో జరిగిందని స్థానికులు తెలియజేశారు. ఇట్టి విషయం స్థానిక ఎస్సై బాల వెంకటరమణ ను వివరణ కోరగా ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మెట్లకుంట గ్రామానికి చెందిన అల్లిపురం బాలమ్మ (60) భర్త అల్లిపురం రామయ్య, మృతురాలు ఈనెల 11 తేదీ నాడు మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఇంటికి తాళం వేసి తాళం చెవి అక్కడే బయటపెట్టి కనిపించకుండా పోయిందని అప్పటినుండి తెలిసిన చుట్టాల దగ్గర తదితర ప్రాంతాల్లో వెతుకుతూ ఉండగా,ఇంతలోనే చెరువులో మృతురాలు శవం ఆచూకీ తెలియడంతో మృతురాలు అక్క కూతురు అల్లిపురం బాలమోగులమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పచెప్పినట్లు స్థానిక ఎస్సై తెలియజేశారు.

### జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ గెలుపు హర్షణీయం

### మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్



**శామీర్‌పేట్, మేజర్ న్యూస్ (నవంబర్, 14):** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో నవీన్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలుపు సాధించడం హర్షణీయమని తూంకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నవీన్ యాదవ్ ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కారానికి ముందుండే యువ నాయకుడు. ప్రజలు కాంగ్రెస్ హస్తానికి చూపిన విశ్వాసం ఈ విజయం ద్వారా ప్రతిఫలించింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో పెరుగుతున్న నమ్మకానికి ఈ ఫలితం నిదర్శనం" అని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఓటర్లు, కాంగ్రెస్ శ్రేణులు అందరికీ అభినందనలు తెలిపారు.

# 'మీ డబ్బు -మీ హక్కు'తో అన్‌క్లెయిమ్డ్ ఫండ్స్ పరిష్కారానికి బ్యాంకులు ముందుకు రావాలి

### మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్, 14):** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో కేంద్ర ఆర్థిక సేవల విభాగం మార్గదర్శకాల ప్రకారం ఫేజ్%-%4 అన్‌క్లెయిమ్డ్ ఫండ్స్ (%ణజూూఖీ%) ప్రత్యేక శిబిరం ను లీడ్ బ్యాంక్ ఆఫీస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా ప్రారంభించారు. బ్యాంకులు, బీమా సంస్థలు, ఆర్థిక విభాగాల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా మాట్లాడుతూ,...

"హక్కుదారుల డబ్బు వారి చేతుల్లోకే చేరాలి. అందుకు ప్రతి బ్యాంకు, ప్రతి ఆర్థిక సంస్థ బాధ్యతగా పనిచేయాలి. 31 డిసెంబర్ 2025లోపు అన్ని అన్‌క్లెయిమ్డ్ ఫండ్స్ క్లెయిమ్‌లను పూర్తిగా సెటిల్ చేయాలి" అని స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్ చేయని నిధుల వివరాలను తక్షణమే అందించాలని, ప్రజలకు క్లెయిమ్ ప్రక్రియ మరియు కావలసిన రుజువుల వివరాలు స్పష్టంగా చేరేలా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.

ఈ సందర్భంగా ఆర్బీఐ జీఎం, ఎల్డీఎం, కెనరా బ్యాంక్ డీజీఎం, నాబార్డ్ డీడీఎం మాట్లాడుతూ,..

"10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేయని డిపాజిట్లు ఆర్బీఐ DEAF ఖాతాకు బదిలీ అయ్యేలోపు హక్కుదారులు తిరిగి పొందేందుకు బ్యాంకులు ముందుగా చర్యలు తీసుకోవాలి" అని పేర్కొన్నారు. పెండింగ్ క్లెయిమ్‌ల పరిష్కారాన్ని వేగవంతం చేయడానికి బ్యాంకుల మధ్య సమన్వయం బలోపేతం కావాలని సూచించారు.

శిబిరంలో పాల్గొన్న కొంతమంది చట్టబద్ధ హక్కుదారులకు, సంబంధిత బ్యాంకుల అధికారుల సమక్షంలో ఆర్బీఐ జీఎం సుబ్రభత్ మంజూరు పత్రాలను అందజేశారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న నిధులను తిరిగి పొందడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల సొమ్ము ప్రజలకే చేరాలనే లక్ష్యంతో ఈ శిబిరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి అని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్బీఐ జీఎం సుబ్రభత్, కెనరా బ్యాంక్ జిల్లా కోఆర్డినేటర్ డీజీఎం కృష్ణ కాంత్ రాయ్, నాబార్డ్ డీడీఎం అఖిల్ పున్న, ఎల్డీఎం సి. శివ ప్రసాద్, అలాగే అన్ని బ్యాంకులు, బీమా సంస్థల నోడల్ అధికారులు మరియు క్లెయిమ్ సెటిల్ చేసుకున్న లబ్ధిదారులు పాల్గొన్నారు.





### నవీన్ యాదవ్ గెలుపుతో మూడు చింతలపల్లిలో

### కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు...



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (నవంబర్, 14):**

జూబ్లీహిల్స్ బైఎలక్షన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందడంతో మూడు చింతలపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచుకుంటూ విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దోసకాయల వెంకటేష్ మాట్లాడుతూ"ప్రజా ప్రభుత్వం ప్రజలతో నిలబడినప్పుడు ప్రజలు కూడా ఆ ప్రభుత్వానికే పట్టం కడతారు. జూబ్లీహిల్స్ ఫలితం ప్రజల నమ్మకం ఏ దిశగా ఉందో స్పష్టంగా చెప్పింది. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని మేము ధీమాగా ఉన్నాం" అని అన్నారు. సంబరాల్లో బండి జగన్నాథం, వేణుగోపాలరావు, ఇర్రి రవీందర్ రెడ్డి, వంగా వెంకట రమణారెడ్డి, గుర్రం బస్వా రెడ్డి, జెర్రి పోతుల నర్సిములు, కిసరి నర్సిములు ముదిరాజ్, మర్యాల వీరేషం గుప్తా, బండి రవి, మల్లా రెడ్డి, లక్ష్మణ్, జయల పాండు, దామోదర్ రెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదలను ఆదుకుంటాం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 14): ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిరుపేదలకు ఎల్లవేళలా అండగా ఉంటూ ఆదుకుంటామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కేశంపేట మండలంలోని 20 లబ్దిదారులకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి పనిచేస్తుందని, ఎమ్మెల్యేగా తాను కూడా పేద ప్రజల బాగు కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు. చెక్కులు అందుకున్న లబ్దిదారులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, ఏఎంసీ డైరెక్టర్లు భాస్కర్‌గౌడ్, కరుణాకర్, నాయకులు ఇబ్రహీం, రాఘవేందర్‌రావు, రాములునాయక్, ఆమేర్‌లతో పాటు లబ్దిదారులు పాల్గొన్నారు.



# సంక్షేమం అభివృద్దే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయం

▶▶ మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ▶▶ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయంలో సంబరాలు






కందుకూరు,మేజర్‌న్యూస్(నవంబర్ 14): కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24729 ఓట్ల మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునితపై భారీ విజయం సాధించడంతో శుక్రవారం మండల కేంద్రంలో సింగిల్ విండో పీఏసీ చైర్మన్ సత్తినేని వెంకట్రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని టపాకాయలు పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ... సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇస్తున్న భరోసాతోనే కాంగ్రెస్ పార్టీ విజయానికి కారణమైనదని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేట్ ఎండి అప్జల్ బేగ్,సింగిల్ విండో డైరెక్టర్ సాధ పాండురంగారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, యుగేందర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్, నాయకులు సయ్యద్ అజీజ్, గుంద్ర సుధాకర్‌రెడ్డి, సరికొండ జగన్, గోపాల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, గాదే కుమార్,బొర్ర సురేష్,వినోద్ చారీ, ఎస్సీసెల్ అధ్యక్షులు కత్తుల వెంకటేష్,ఏకులమహేందర్, వరికుప్పల బాబు, వీరారెడ్డి, శ్రీనునాయక్, కె.సురేందర్,లోకేష్, నర్సింహ,మల్లేష్ యాదవ్, రాము, వెంకటేష్, శ్రీను,కృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

★మాజీ ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ శ్రేణుల సమక్షంలో బొక్క జంగారెడ్డి కేక్ కట్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువకులు నెహ్రూను ఆదర్శంగా తీసుకుని దేశసేవ,అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకరావాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు





షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 14): షాద్‌నగర్ పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో బాగంగా పట్టణంలోని నారాయణ పాఠశాలలో నారాయణ ప్రీమియర్ లీగ్ పేరుతో చిన్నారులకు పలు పోటీ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల నిర్వాహకులు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమాలను ఉద్దేశించి పాఠశాల ఏజీఎం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నారాయణ పాఠశాలలో కేవలం చదువే కాకుండా విద్యార్థులు మానసికంగా, శారీరకంగా దృడంగా ఉండాలనే ఉద్దేశ్యంలో ఇలాంటి పలు కార్యక్రమాలు చేపడుతామన్నారు. విద్యార్థులకు నిర్వహించిన రన్నింగ్ రేస్, మ్యూజికల్ చైర్ వంటి ఆటల పోటీల ద్వారా చురుకుగా వ్యవహరించే తీరు అలవాటు చేసిన వారవుతామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మాధవి, ఈకిడ్స్ కోఆర్డినేటర్ మాధురి, వైస్ ప్రిన్సిపల్ అనసూయ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజాపాలనకే పట్టంగట్టిన జూబ్లీహిల్స్ ప్రజలు

▶▶ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి ఆధ్వర్యంలో 228పోలింగ్ బూత్ వెంకటగిరి కాలనీ యూసూఫ్‌గూడలో అత్యధిక మెజార్టీ ▶▶ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలుపుకు నిర్వీరామంగా కృషిసల్పిన పార్టీ శ్రేణులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు : కాంగ్రెస్ సీనియర్‌నేత సూధిని కొండల్‌రెడ్డి, విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 14): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలతో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌ను గెలిపించినట్లు మాడ్గుల మండల సీనియర్ కాంగ్రెస్ నేత సూధిని కొండల్‌రెడ్డి, విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డిలు అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో రెండు దఫాలుగా అధికారంలో ఉన్నవారు ప్రజాసమస్యలు గాలికొదిలి కుటుంబ పాలనకే పరిమితమై నేడు కాంగ్రెస్‌పై అసత్యప్రచారాలకు ఒడిగట్టినా జూబ్లీహిల్స్ ప్రజలు విపక్ష పార్టీల మాటలు విశ్వసించకుండ కాంగ్రెస్‌కు పట్టంగట్టినట్లు వారు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందడం పట్ల శుక్రవారం కొండల్‌రెడ్డి, సాయిరెడ్డిలు హర్షం వ్యక్తం చేస్తూ మేజర్‌న్యూస్‌తో మాట్లాడారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసూఫ్‌గూడ వెంకటగిరి కాలనీ 228 పోలింగ్ బూత్ ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించగా మాడ్గుల మండలంతో పాటు కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కాంగ్రెస్ గెలుపుకు కృషిచేయడంతో ఈ పోలింగ్ బూత్‌లో కాంగ్రెస్‌కు అత్యధిక మెజార్టీ వచ్చిందని వారు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రజాపాలనకు అన్నివర్గాల మద్దతు లభిస్తున్నదనేందుకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికనే నిదర్శనమని, రాబోవు స్థానిక ఎన్నికల్లో సైతం ప్రజలు విపక్ష పార్టీలను విశ్వసించకుండ కాంగ్రెస్‌కు మద్దతుగా నిలువనున్నట్లు సూధిని కొండల్‌రెడ్డి, బొజ్జ సాయిరెడ్డిలు ధీమా వ్యక్తం చేశారు.

# మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీ



మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు14): జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సందర్భంగా శుక్రవారం మహేశ్వరం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు గొల్లూరి .. మాట్లాడుతూ నవీన్ యాదవ్ విజయంలో మేమంతా భాగస్వాములైనందుకు గర్వపడుతూ విజయం హైదరాబాదులో హైడ్రాకు మద్దతు పలికిన విజయంగా రేవంత్ రెడ్డి 20 నెలల పరిపాలన కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు అనుకూలంగా పడ్డ ఓట్లుగా భావిస్తా ఉన్నామని, కేటీఆర్ 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలన 20 నెలల కాంగ్రెస్ పాలన పై జరుగుతున్న ఎన్నికగా అభివర్ణించారు. వారికి చెంపపెట్టుగా ఈరోజు కాంగ్రెస్ పథకాలకు రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇచ్చిన విజయంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. . ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, కాకి ఈశ్వర్ ,సేవ్య నాయక్, నాగేందర్ నాయక్, రాజు నాయక్, శ్రీశైలం, రాకేష్ ,నరసింహ, రవీందర్ నాయక్, జి గణేష్, సుభాష్, లాజర్, శశికాంత్ నాయక్, ఎన్ఎస్‌యుఐ యూత్ కాంగ్రెస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 14): జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మ్రోగించడంతో చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు టపకాయాలు పేల్చి సంబరాలు జరుపుకుని ఆనందంతో పార్టీ కార్యకర్తలు స్వీట్లు తినిపించుకున్నారు. ఈసందర్భంగా చేవెళ్ల, ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.... జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ ఘనవిజయం సాధించారని, 24711 ఓట్ల మెజార్టీతో గెలుపొందారని తెలిపారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి ఇది గొప్ప విజయమని, ప్రజాపాలనపై ప్రజల్లో మరింత నమ్మకం పెరిగిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ ఉప ఎన్నికలే నిదర్శనమన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి, మాజీ సర్పంచులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, దావల్గారి గోపాల్‌రెడ్డి, పడాల ప్రభాకర్, లొంక శ్రీనివాస్‌గౌడ్, ఎండీ జహంగీర్, సోసైటీ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, ఓబీసీసెల్ మండల అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్ధన్, మండల మాజీ యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, నాయకులు ఖదీర్, జగన్‌గౌడ్, బురాన్ సురేష్, లియాకత్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు లక్ష్య సాధనతో విద్యను అభ్యసించాలి





## జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 14):** విద్యార్థులు లక్ష్య సాధనతో విద్యను అభ్యసించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ సూచించారు. శుక్రవారం కొడంగల్ కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలల మనుగడ, రక్షణ, అభివృద్ధి, భాగస్వామ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ హజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినిలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఉన్నత శిక్షరాలను అధిగమించే విధంగా విద్యను అభ్యసించాలన్నారు. వివిధ భాషలపై పట్టు సాధించాలని సూచించారు. చదువుకున్న కళాశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. మన కళ ఎప్పుడు గొప్పగా ఉండాలని, అదే విధంగా నమ్మకంతో ముందుకు సాగాలన్నారు. బాల్య వివాహాల విషయంలో చట్టబద్దంగా ఉండాలని, చట్టానికి వ్యతిరేకంగా బాల్య వివాహాలు నిర్వహించినట్లయితే వివాహాలను ప్రోత్సహించిన వారిపై, తల్లిదండ్రులపై చట్టరీత్యా చర్యలు ఉంటాయన్నారు. బాల్య వివాహాలు నిర్వహిస్తే డయల్ 1098కు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలతో కలిగే అనర్థాలపై వివరించారు. ప్రతీ ఒక్కరూ మంచి పోషక ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. విద్యార్థినిలు ఆత్మరక్షణకు కరాటే నేర్చుకొని ప్రదర్శించడం అభినందనీయం అన్నారు. విద్యార్థినిలు ప్రదర్శించిన కరాటే, నృత్యాలు, బాల్య వివాహాలతో జరిగే నష్టాలపై బుర్ర కథ ద్వారా సూచించిన విషయాలు ఆకట్టుకున్నాయి. అదే విధంగా విద్యార్థినిలు తయారు చేసిన క్రాఫ్ట్ పరికరాలను పరిశీలించి అభినందించారు. బాలల దినోత్సవం సందర్భంగా వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినిలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు, ప్రశాంస పత్రాలు అందించారు. అనంతరం చేయి చేయి కలుపుదాం, బాల్య వివాహాలను అరికడదాం ప్రచార రథాన్ని కలెక్టర్ ప్రారంభించారు.

**యంగ్ ఓరేటర్ క్లబ్ మిడ్ ఇయర్ సోకేస్ అభినందనీయం**

కొడంగల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన యంగ్ ఓరెటర్ క్లబ్ మిడ్ ఇయర్ సోకేస్‌ను జిల్లా కలెక్టర్ వీక్షించారు. విద్యార్థులు నిర్వహించిన ఆంగ్ల భాష సంభాషణకు సంబంధించి ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డీడబ్ల్యూవో కృష్ణవేణి, డీఎంహెచ్‌వో స్వర్ణకుమారి, ఏఎంవో రామ్‌మస్తాన్, వైవోసీ జిల్లా మేనేజర్ విజయ్‌కుమార్, తహసీల్దార్ రాంబాబు, ఎంపీడీవో ఉషారాణి, సీడీపీవో కాంతారావు, కళాశాల ప్రిన్సిపాల్ స్రవంతి, ఎంఈవో రాంరెడ్డి, జీసీడీవో శ్రీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






# స్వామి వివేకానంద పాఠశాలల్లో ఘనంగా బాలల దినోత్సవం

- నెహ్రూ వేశాదారణలో చిన్నారులు






**పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 14)ః**

పెద్దేముల్ మండల కేంద్రంలోని స్వామి వివేకానంద పాఠశాలల్లో శుక్రవారం చిన్నారులు బాలల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. భారత తోలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా ప్రతి సంవత్సరం నవంబర్– 14 బాలల దినోత్సవం కార్యక్రమాన్ని జరుపుకోవడం జరుగుతుందని పాఠశాల కరస్పాండెంట్ కె. కరుణాకర్‌రెడ్డి తెలియచేశారు . చిన్న పిల్లలను నెహ్రూ, చాచ నెహ్రూ అని పిలిచే వారు. పిల్లలన్నా, గులాభిలన్న ఆయనకు ఎంతో ఇష్టంఅన్నారు. విద్యార్థులు ఉపాద్యాయలుగా మారి విద్యార్థులకు విద్యా భోదన చేశారు.చిన్నారులు ప్రదానోపాధ్యాయులుగా బీ. నవీన్‌కుమార్, జిల్లా విద్యాధికారిగ నందకిషోర్, ఎంఈఓగా కార్తీక్‌తో పాటు ఉపాధ్యాయులుగా మారి వారి విధులు నిర్వహించారు. చక్కగ బోదించిన విద్యార్థులకు ప్రథమ , ద్వితియ బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతు నేటి బాలురే రేపటి పౌరులన్నారు. బాలురు, బాలికలు తేడా లేకుండా ప్రతి ఒక్కరికి చదువు నేర్పించాలన్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కె. కరుణాకర్‌రెడ్డి, ప్రిన్సిఫాల్ పి. జయంతి, ఉపాధ్యాయులు రాధా, నిర్మల, వెంకటలోఈ్మ, ఆశోక్, నరేష్‌రెడ్డి, ఆఫసిన, సునితతో పాటు విద్యార్థిని, విద్యార్థులు, తల్లి తండ్రులు తదితరులు పాల్గోన్నారు.




# ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం

- పాల్గొన్న మండల విద్యాధికారి ఈ వెంకట్




**దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 14)ః**

భారతదేశ మొదటి ప్రధానమంత్రి అయిన పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన శుభ సందర్భంగా బాలల దినోత్సవం కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాల అయినాపూర్ లో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులుశుక్రవారం నాడు ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యార్థులు ఉపాధ్యాయులుగా ప్రధానోపాధ్యాయులుగా మండల విద్యాధికారిగా జిల్లా విద్యాధికారిగా వారి వారి బాధ్యతలను నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు పాటలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఈ వెంకట్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా భారత బావి పౌరులుగా ఉన్నత సమాజానికి రూపకర్తలుగా పేర్కొన్నారు. విద్యార్థులకు బాలల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబు చంద్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి మేఘ్య , ఉపాధ్యాయులు డి. రవికుమార్, వి సూర్య, ముజీబ్ ,ఫారత్ మేడం, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి



**కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 14):**

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ అన్నారు. ప్రభుత్వం ద్వారా పాఠశాలలో అందించిన రెండు కంప్యూటర్‌లను శుక్రవారం పాత కొడంగల్ తండా ప్రాథమిక పాఠశాలలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్నీ సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవంలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హన్మ్యానాయక్, ప్రధానోపాధ్యాయుడు రమేశ్, ఉపాధ్యాయులు శివ, అంగన్‌వాడీ టీచర్ రమాదేవి, శ్రీను నాయక్, తండావాసులు పాల్గొన్నారు.

# ప్రతి రోజు వ్యాయమం చేయాలి



**దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 14)ః** వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా పీహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రజిత ఆధ్వర్యంలో దోమ మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం లేదా నడవడం, శారీరక శ్రమ చేయడం ద్వారా మధుమేహాన్ని నియంత్రిచవచ్చని మెడికల్ ఆఫీసర్ రజిత తెలిపారు. ఈ ర్యాలీలో సి హెచ్ ఓ. విజయలక్ష్మి, ఎంపిహెచ్‌ఈఓ ప్రభు లింగం, పల్లె దవఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అఖిల్, డాక్టర్ సాయి తేజ, సూపర్వైజర్ సిబ్బంది, ఏఎన్‌ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం




కందుకూరు, మేజర్‌న్యూస్( నవంబర్ 14): పండిట్ జవహార్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని పులిమామిడి పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ప్రధానోపాధ్యాయులు, పీఆర్‌టీయు మండల ప్రధానకార్యదర్శి దేవేందర్, ఉపాధ్యాయులు కళావతి,రాజేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం, ఉపన్యాసం, పాటలు,డాన్స్ పోటీలు నిర్వహించారు, చక్కటి ప్రతిభ కనభర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు.ఈసందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ... నేటి బాలలే రేపటి పౌరులని బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు,పాఠశాలకు మంచి పేరు తీసుకవచ్చి ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు.

# మండలంలో అంబరాన్నంటిన కాంగ్రెస్ సంబురాలు

★జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి ఘనవిజయంపై వివిధ గ్రామాలలో బాణాసంచా కాల్చి ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేసిన కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు






మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 14): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, రేవంత్‌మిత్రమండలి అధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా మండల పరిధిలోని కొల్కులపల్లిలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు విజయోతసవ సంబురాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్ , పార్టీ శ్రేణులు గ్రామంలో కాంగ్రెస్‌కు అనుకూలంగా ర్యాలీ నిర్వహించి బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. మండల పరిధిలోని ఆర్కపల్లిలో సింగిల్‌విండో మాజీ డైరెక్టర్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన కూడలి ఎదుట బాణాసంచా కాల్చి ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేసి కాంగ్రెస్‌కు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ యాచారం బిక్కుగౌడ్, మాజీ వార్డుసభ్యులు సిరుసవాడ సతీష్‌ప్రజాపతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిరుసవాడ శ్రీనివాస్‌ప్రజాపతి, ఏర్పుల బిక్కయ్య, షకీల్, షాపోద్దీన్, తోలు తిరుపతయ్య, తోలు యాదయ్య, బండ గణేష్ బండ జంగయ్య, సిరుసవాడ రాజ్‌కుమార్, సీత రమేష్, బండ వెంకటేష్, నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని అవురుపల్లిలో మాజీ సర్పంచ్ బాలమోని అలివేలుహరిమోహన్‌గౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్ బాలమోని వెంకటయ్యగౌడ్‌ల ఆధ్వర్యంలో గ్రామ కూడలిలో బాణాసంచా కాల్చి పెద్ద సంబురాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అలువాల వెంకటయ్యగౌడ్, నాప బీరయ్యకురుమ, పోలె చంద్రయ్య, శేఖర్, శ్రీకాంత్, దార్ల నర్సింహ్మ, పోలె వీరయ్య, గుడ్ల రవి, రమేష్, బుద్దారం మల్లయ్య, బొంబాయి జంగయ్య, శెట్టిపల్లి మైసమ్మ, పోలె కృష్ణమ్మ, పోలె జంగమ్మ తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా కాంగ్రెస్, ముఖ్యమంత్రికు అనుకూలంగా నినాదాలు చేస్తూ ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల మండల కేంద్రంలో రేవంత్‌మిత్రమండలి జిల్లా అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్‌కమిటి ఎస్సీసెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జింకల భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంబురాల్లో మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు జూబ్లీహిల్స్‌లో నవీన్‌యాదవ్ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు జరుపుకున్నారు.

## జూబ్లిహిల్స్ ఎన్నికల్లో కింగ్‌మేకర్ ఎమ్మెల్యే శంకరన్న

– ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నాయకులు అభినందనలు



కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 14): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ గెలుపుకోసం కింగ్ మేకర్‌గా పనిచేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్నకు కేశంపేట మాజీ జడ్పిటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి, మండల నాయకులు అభినందనలు తెలిపారు. శుక్రవారం ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం నాయకులు ఎమ్మెల్యేకు శాలువాలు, పూలమాలలతో పాటు పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలతో ముంచెత్తారు. జూబ్లిహిల్స్ నియోజకవర్గంలోని 246,247,248, 249,250,251,252 వార్డుల ఇంచార్జ్‌గా వ్యవహరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో నెల రోజుల పాటు పార్టీ శ్రేణులు అద్భుతంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేశాయని నాయకులు కొనియాడారు. ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపిన వారిలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పిప్పళ్ల శ్రీనాథ్, మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, నాయకులు తాండ్ర శ్రావణ్‌రెడ్డి, యెన్న శ్రీధర్‌రెడ్డిలు ఉన్నారు.

# ఆధునిక సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలి

## సింబయోసిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నిలజీ సమ్మిట్‌లో హార్ట్‌ఫుల్‌నెస్ సంటర్ చైర్మన్ సంజయ్‌సెహగల్




నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 14): నందిగామ మండల పరిధిలోని సింబయోసిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కేంద్రంలో శుక్రవారం హైద్రాబాద్ ఐఇఇఇ బ్రాంచ్‌కు చెందిన విద్యార్థుల ఆధ్వర్యంలో లీడర్‌షిప్ సమ్మిట్ –2025ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేశం నలుమూలలనుంచి విద్యార్థులు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు పెద్ద సంఖ్యలో హాజరుకాగా తొలిరోజు కార్యక్రమంలో భాగంగా హార్ట్‌ఫుల్‌నెస్ సంటర్ చైర్మన్ సంజయ్‌సెహగల్, ఇతర అతిథులు, అధ్యాపకులు విద్యార్థి నాయకులు తమ అనుభవాలు, పరిశ్రమలో తాజా ధోరణులు, భవిష్యత్ నాయకత్వ ప్రతిభపై ప్రసంగించారు.ఈ సందర్భంగా మార్గదర్శకత్వం, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, నైపుణ్యాభివృద్ధి, సాంకేతికతలోని కొత్త అవకాశాలపై లోతైన అవగాహనను హార్ట్‌ఫుల్‌నెస్ సంటర్ చైర్మన్ సంజయ్‌సెహగల్ వివరించారు.అదేవిధంగా కెరీర్ అభివృద్ధి, ప్రపంచ స్థాయి అవకాశాలు, ఇన్నోవేషన్, ప్రొఫెషనల్ వృద్ధి వంటి అంశాలపై విద్యార్థులలో కొత్త ఆలోచనలను రేకెత్తించేలా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో దేశ నలుమూలలకు చెందిన విద్యార్థులతో పాటు పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

## మధుమేహ నియంత్రణకు జీవణశైలి మార్పులే శ్రీరామరక్ష

జిల్లా గవర్నర్ 320ఏ డాక్టర్ జి.మహేంద్రకుమార్‌రెడ్డి




కందుకూరు, మేజర్‌న్యూస్(నవంబర్ 14): మధుమేహ నియంత్రణకు జీవణశైలి మార్పులే శ్రీరామరక్ష అని జిల్లా గవర్నర్ 320 ఏ డాక్టర్ జి.మహేంద్ర కుమార్ రెడ్డి అన్నారు. ప్రపంచ మధుమేహ అవగాహన దినోత్సవం సందర్భంగా శుక్రవారం కందుకూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మధుమేహ శిభిరానికి మహేంద్ర కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... మధుమేహం అనేది ఒక మెటబాలిక్ డిజార్డర్ అని ఇది జబ్బుకాదు కాని, నేటి ఆధునిక జీవనంలో ఆహర, నిద్ర సమయాలలో మార్పుల వలన మధుమేహం మహమ్మారిగా మారే ప్రమాదం ఉందని, దాన్ని ఎదుర్కొనడానికి ఒకే ఒక్క ఆయుధం జీవనశైలిలో మార్పులతో నియంత్రించుకోవచ్చని అన్నారు. మన జీవతంలో వేగం, ఉరుకులుపరులు, ఆహారంపై శ్రద్ధ లేకపోవడం,నిద్రసమయాలలో మార్పులు, ముఖ్యంగా మొబైల్ ఫోన్స్,ఇంటర్ నెట్స్‌పై ఆధారపడి జీవించడంతో జీవన క్రియలు అతలాకుతలమై మధుమేహ గ్రస్తులుగా మారుతున్నారని ఆయన పేర్కొన్నారు. దీనికోసం జీవన అలవాట్లలో మార్పు క్రమశిక్షణతో కూడిన ప్రణాళిక బద్ధమైన జీవన విధానం అవసరమని మహేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. శిభిరంలో 73 మందికి నిర్ధారణ చేయగా ఆరుగురు కొత్తగా మధుమేహం పాజిటివ్‌గా తేలారని, వారు మరొక్క మారు ల్యాబ్‌లో పరీక్షలు చేయించుకోవాలని సలహా ఇచ్చామని క్లబ్ కార్యదర్శి జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ కార్యదర్శి తాళ్ల అంజయ్య, క్లబ్ కోశాధికారి కుంచకూరి వెంకటేశ్వర్లు గుప్తా పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఘన విజయం

## సంబరాలలో జల్ పల్లి కాంగ్రెస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 14):జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సూచనల మేరకు శుక్రవారం సాయంత్రం జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మన్న రవికుమార్, మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో కాంగ్రెస్ నాయకులతో కలిసి బాణాసంచాలు కాల్చి, స్వీట్స్ పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ విజయానికి స్ఫూర్తి అని అన్నారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ విజయానికి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి కృషి ఎంతో ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు కలుగుతుందనే నమ్మకంతోనే జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించారని తెలిపారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ ఓటమికి ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నిన ప్రజలు అభివృద్ధికి ఓటు వేశారని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కష్టపడ్డ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు, ఓట్లు వేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన నారాయణ సి బి ఎస్ సి హై స్కూల్ యాజమాన్యం





గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 14) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ నారాయణ సి బి ఎస్ సి హై స్కూల్ యాజమాన్యం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు త్రో బాల్, కోకో, రన్నింగ్, కబడ్డీ, రిలే రేస్ వంటి క్రీడా పోటీలను నిర్వహించి. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. క్రీడలతోపాటు విద్యార్థులచే శాయ నృత్య ప్రదర్శనలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ జె. సురేష్, అకాడమిక్ డీన్ ఏ .తులసి, వైస్ ప్రిన్సిపల్ రమ్య, ఏవో మనోజ్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపిన కొల్లూరు కిరణ్



గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 14)జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ మెజారిటీతోటి గెలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపిన నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొల్లూరు కిరణ్

# అనంతగిరి ఆధ్యాత్మికతను కాపాడుకుందాం...

● హిందూ జనశక్తి అధ్యక్షులు లలిత్ కుమార్
● గిరి ప్రదక్షిణకు భారీగా తరలివచ్చిన భక్తులు













**వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 14):** అనంతగిరి ఆధ్యాత్మికతను, ప్రకృతి వనరులను కాపాడుకుందామని హిందూ జనశక్తి అధ్యక్షులు లలిత్ కూమార్ పిలుపు నిచ్చారు. ప్రతీ సంవత్సరం హిందూ జనశక్తి ఆద్వర్యంలో నిర్వహించే గిరి ప్రదక్షిణకు అతిథిగా మాణిక్ ప్రభు సంస్థాన్ పీఠాదిపతి బాల మార్తాండ మహారాజ్,మరియు శ్రీ జ్ఞానపీఠం మహర్షి సాధూ మహారాజ్ శ్రీ రఘోత్తమా మహారాజ్ గార్లు పాల్గొన్నారు. ఈ పాదయాత్ర 25 కిలోమీటర్ల పాటు కొనసాగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన హిందూ జనశక్తి అధ్యక్షులు లలిత్ కూమార్ మాట్లాడుతూ..., గత ఆరు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న గిరి ప్రదక్షిణ ను అనంత పద్మనాభ స్వామి ఆలయం అధికారికంగా నిర్వహించక పోవడం బాధాకరమన్నారు. అనంతగిరి కొండలను కాపాడుకోవడం కోసమే ఈ గిరి ప్రదక్షిణను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం మొదలు పెట్టిన గిరి ప్రదక్షిణ రూపకర్తలకు అభినందనలు తెలిపారు.గిరి ప్రదక్షిణం ద్వారా హిందువులలో చైతన్యం తీసుకురావడం ముఖ్య ఉద్దేశమని భక్తితో పాటు ధర్మంపై అవగాహన అవసరమని హిందువులు సంఘటితమై అవసరమైతే ప్రతిదాడులకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. లవ్ జీహాద్ మత మార్పిడి లాంటి ప్రమాదాలను ఎదుర్కోవాలి అంటే కేవలం భక్తి,భజనలతో పాటు ఎదిరించే తత్వం కూడా హిందువులల్లో పెరగాలి.ధర్మం కోసం పోరాటం, త్యాగం అవసరమన్నారు. ఈ సందర్భంగా పరిగి బీజేపీ నాయకులు బూనెటి మారుతీ కిరణ్ మాట్లాడుతూ ....హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టాలంటే ప్రతి దాడులు అవసరమని అన్నారు. హిందూ దర్మ పోరాటం కోసం తన వంతు ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. హిందువులు వ్యాపార అభివృద్ధి, నాయకత్వ ఎదుగుదలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, గిరి ప్రదక్షిణ రూపకర్తలు, హిందూ జనశక్తి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద్ రెడ్డి, తాపస్ జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి, టీయూ డబ్ల్యుజే వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింలు, హిందూ జనశక్తి జిల్లా అధ్యక్షులు సారా జగన్, శ్రీధర్ రెడ్డి, పాండుగౌడ్,శ్రీదేవి, వివిద హిందూ సంఘాల నాయకులు, పలువురు వ్యాపారులు పాల్గోన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం...

● కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో అభివృద్ధి చూసే జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారు ● తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ● రూ.1.20 కోట్ల కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 14):పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో తాండూరు మున్సిపల్ పరిధి, తాండూరు మండలానికి సంబంధించిన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేతుల మీదుగా 120 మంది లబ్దిదారులకు రూ. 1కోటి 20 లక్షల 13వేల 920ల విలువైన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.... అభివృద్ధి, పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. పేదింటి పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు అండగా నిలుస్తున్నాయన్నారు. ఈ పథకాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, డీసీసీబీ జిల్లా వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ హబీబ్ లాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేస్త్రి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జే. నాగప్ప,నాయకులు ఉత్తమ్ చంద్, డా. సంపత్ కుమార్, చెంగోల్ రాము, గోపాల్ రెడ్డి, బేల్కటూర్ నారాయణరెడ్డి, శరణ్ బసప్ప, రాజ్ కుమార్, విజయ్ పటేల్, ప్రభాకర్ రెడ్డి,తహసీల్దార్ తారాసింగ్, ఎంపీడీఓ విశ్వప్రసాద్, మున్సిపల్ కౌన్సిలర్లు పట్లోళ్ల నీరజాబాల్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, బొంబీనా, మాజీ ఎంపీటీసీ రాజ్ కుమార్, ఏఎంసీ డైరెక్టర్లు ఉదయ్ భాస్కర్, జర్నప్ప, నేతలు పండరి, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంత జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

● టీయూడబ్ల్యూజే ఐజేయు జాతీయ కౌన్సిల్ మెంబర్ శివకుమార్ గౌడ్



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 14)** గ్రామీణ ప్రాంత జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టియుడబ్ల్యుజే ఐజేయు జాతీయ కౌన్సి ల్ మెంబర్ శివకుమార్ గౌడ్ పేర్కొన్నారు. నూతనంగా జాతీయ కౌన్సిల్ మెంబర్ గా ఎన్నికైన శివ కుమార్ గౌడ్‌ను శుక్రవారం కుల్కచర్ల మండల జర్నలిస్టు యూనియన్ మండల అధ్యక్షుడు పాండు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శివకుమార్ గౌడ మాట్లాడుతూ... నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను తూచా తప్పకుండా పాటిస్తూ జర్నలిస్టుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సీనియర్ జర్నలిస్టు సురేష్, మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్య క్షుడు రమేష్, కార్యవర్గ సభ్యులు విజయ్, వినోద్, రాఘవేంద్ర చారి, రవికు మార్, అరవింద్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# తాండూరులో జరిగిన శుభ కార్యంలో పాల్గొన్న ప్రభుత్వచీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి...

●మఠం కౌశిక్‌ను ఆశీర్వాదించిన మహేందర్ రెడ్డి, తదితరులు



**తాండూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 14):**తాండూరు పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మఠం నిరంజన్ స్వామి కుమారుడైన మఠం కౌశిక్ నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో శుక్రవారం నాడు పలువురు ప్రముఖులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. టౌన్‌లోని వినాయక పంక్షన్ హల్‌లో ఏర్పాటు చేసిన శుభ కార్యక్రమంలో పాల్గొని కౌశిక్‌ను ఆశీర్వాదించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వచీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తండ్రి విఠల్ రెడ్డిలు తమ తమ అనుచరులతో కలిసి విడి విడిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు కరణం పురుషోత్తం రావు, దారసింగ్, రవి గౌడ్, మురళీ కృష్ణ గౌడ్, సురేందర్ రెడ్డి, బాల్ రెడ్డి, మాధవ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు రాంచందర్, సంజీవ్, మోహన్‌తో పాటు పలువురు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుతో తాండూరు సంబరాలు...

● ఎమ్మెల్యే బుయ్యని ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్న శ్రేణులు



**తాండూరు,మేజర్ న్యూస్ (నవంబర్ 1):** హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందడంతో శుక్రవారం నాడు తాండూరులో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో టపాసులు పేల్చి సంబరాలు చేశారు. ఎమ్మెల్యే బుయ్యని ఇంచార్జిగా ఉన్న ప్రాంతాల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి భారీగా మెజారిటీ వచ్చింది అని పార్టీ నేతలు పేర్కొన్నారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు దార సింగ్, డాక్టర్ సంపత్ కుమార్, సర్దార్ ఖాన్, మల్లికార్జున్, కందనేల్లి కిరణ్,లొంకా నర్సిములు, అజయ్ ప్రసాద్, అభిబ్ లాల, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు కలలను సాకారం చేసుకోవాలి

## –పల్లవి కిడ్స్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీకాంత్‌ముదిరాజ్

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 14)ః విద్యార్థులు కలలను సాకారం చేసుకోవాలని పల్లవి కిడ్స్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీకాంత్‌ముదిరాజ్ అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం చేవెళ్లలోని పల్లవి కిడ్స్ స్కూల్‌లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల సంప్రదాయ దుస్తులు ధరించి నృత్యాలు, పాటలు, నాటికలతో ఆకట్టుకున్నారు. స్కూల్ ప్రాంగణం విద్యార్థులు తయారు చేసిన అలంకరణ చిత్రలతో అందంగా తీర్చిదిద్దారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ శ్రీకాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ.... విద్యార్థుల సృజనాత్మకత, నైపుణ్యాలను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ప్రతి బాలుడు తన కలలను నిజం చేసుకునేలా విద్యా వాతావరణం కల్పించడం మా పాఠశాల లక్ష్యమన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సాహించే కార్యకలాపలు మరింతగా నిర్వహిస్తామన్నారు. అనంతరం ప్రిన్సిపల్ విద్యార్థులకు చాక్లెట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.



# ప్రతి ఒక్కరు అవినీతి నిర్మూలనకు నిబద్ధతతో పనిచేయాలి

- యాంటి కరప్షన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన చెక్కిళ్ళ రాజు
- నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులను సత్కరించి అభినందించిన ఫౌండేషన్ రాష్ట్ర చైర్మన్ ఇన్నారెడ్డి, వైస్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డిలు



రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (నవంబర్ 14): అవినీతి రహిత సమాజనిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అవినీతి నిర్మూలన కొరకు బలమైన, నిబద్ధత గల బృందం పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని యాంటి కరప్షన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర చైర్మన్ ఇన్నారెడ్డి, వైస్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డిలు అన్నారు. ప్రజల సమస్యలకు స్పందించే ధైర్యం, పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి ప్రధాన విలువలతో తమ సంస్థ ముందుకు సాగుతున్నట్లు వారు వివరించారు. యాంటీ కరప్షన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఫౌండేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా చెక్కిళ్ళ రాజు, ఉపాధ్యక్షులుగా సింగారపు శ్రీకాంత్‌లు పదవీబాధ్యతలు చేపట్టి ఫౌండేషన్ జాతీయ డైరెక్టర్ ఉప్పు సంజీవరావు, రాష్ట్ర చైర్మన్ ఇన్నారెడ్డి, వైస్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డిల సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈసందర్భంగా నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులను వారు సత్కరించి అభినందించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర చైర్మన్ ఇన్నారెడ్డి మాట్లాడుతూ అవినీతి నిర్మూలన కొరకు జిల్లా స్థాయిలో బలమైన, నిబద్ధత గల బృందం పనిచేయడం అత్యవసరమన్నారు. ప్రజల సమస్యలపై స్పందించే ధైర్యం, పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి ఫౌండేషన్ ప్రధాన విలువలని, నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఈ విధానాలను పాటిస్తూ సమాజానికి సేవ చేయాలని సూచించారు. అదేవిధంగా నూతన అధ్యక్షులు చెక్కిళ్ళ రాజు, ఉపాధ్యక్షులు సింగారపు శ్రీకాంత్‌లు మాట్లాడుతూ తమపై ఉంచిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి అవినీతి రహిత సమాజ నిర్మాణానికి శాయశక్తులా కృషిచేస్తామని పేర్కొన్నారు.

# గెలుపు... సంబరాలు



**కీసర,మేజర్ న్యూస్,(నవంబర్ 14):** జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్‌లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో ఘన విజయం సాధించడంతో నాగారంలో పార్టీ నేతలు సంబరాలు జరుపుకున్నారు. శుక్రవారం నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నేతలు బాణసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకున్నారు. జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్‌లో అధికార పార్టీ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలవడం, సిటింగ్ స్థానం బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి సునీతను ఓడించి భారీ మెజారిటీ సాధించడం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సహం నింపిందన్నారు. బీఆర్ ఎస్, బిజెపి జూబ్లీహిల్స్ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఎన్ని ఆరోపణలు, విమర్శలు చేసిన ఓటర్లు వారిస్థానం ఏంటో వారికి ఓటు రూపంలోనే చూపరని విమర్శించారు. ఇకనైనా ప్రతిపక్షాలు అధికార కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం మానేసి ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు గూడూరు అశోక్ యాదవ్, పంగ హరిబాబు, బండారు మల్లేష్ యాదవ్, మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, మంచాల ప్రవీణ్, చినంరాజు సతీష్, మహ్మద్ షఫీ పలువురు పాల్గొన్నారు.

# మణికొండ ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవం...

మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 14)ః మణికొండ మున్సిపల్‌లోని మండల ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీ చ్ ఫర్ చేంజ్ వాలంటీర్ షబానా, పేగ సిస్టమ్స్ ప్రతనిధులు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు వినోదాత్మక కార్యక్రమాలు చేసి అందరిని అలరించారు. అనంతరం షబానా విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ దశరథ్ నాయక్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శన

### అలరించిన చిన్నారి ఆరాధ్య నృత్య ప్రదర్శన





దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 14)ః పరిగి పట్టణ కేంద్రంలో మాస్టర్ మైండ్స్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చిన్నారి ఆరాధ్య నృత్య ప్రదర్శన పాఠశాల బృందాన్ని అలరించింది. మంగళవారం మహానగరం లోని రవీంద్ర భారతి లో నాట్య ప్రదర్శనకు ప్రధాన ప్రశంసలు రావడం తో ఆరాధ్యకి పాఠశాల బృందం చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిన్నారి నృత్య ప్రదర్శన విద్యార్థి విద్యార్థులను పాఠశాల బృందాన్ని అలరించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల్లో లభించే జ్ఞాన సంపదను ప్రజలకు చేరువ చేయాలి

- పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి
- ప్రతి ఒక్కరు పుస్తక పఠనం చేయాలి
- జిల్లా అదనపు కలెక్టర్ ఎం.సుధీర్
- 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 14): గ్రంథాలయాల్లో లభించే జ్ఞాన సంపదను ప్రజలకు చేరువ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ వికారాబాద్ జిల్లా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి అధ్యక్షత వహించారు. అనంతరం కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమమును ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రంథాలయాల్లో లభించే జ్ఞానసంపదను ప్రజలకు చేరువ చేయడం, వివిధ వయస్సుల వారికి అనుగుణంగా రోజుకో ప్రత్యేక కార్యక్రమంతో వారోత్సవాలను నిర్వహించడం ప్రధాన లక్ష్యమని అన్నారు. "గ్రూప్ చర్చలు మరియు పుస్తక పఠనం ద్వారా సాధారణంగా నాలుగు రోజులు పట్టే విజ్ఞానాన్ని ఒక రోజులో పొందగలుగుతారు" అని పేర్కొన్నారు. విజ్ఞానాన్ని కేవలం పోటీ పరీక్షలకు పరిమితం కాకుండా, దినచర్యలో ఒక భాగంగా ప్రశాంతంగా అధ్యయనం చేసే వారు జీవితంలో నిజమైన పురోగతిని సాధిస్తారని తెలిపారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు క్రమశిక్షణ, పఠన అలవాటు, లోతైన ఆలోచన వంటి అంశాలపై మేలుకువలు పాఠకులకు అందించారు. అలాగే, నెహ్రూ, అంబేద్కర్, ఎస్. ఆర్. రంగనాథన్ వంటి మహనీయుల జీవన సత్యాలు, క్రమశిక్షణ, వారు సాధించిన విజయాలు మనకు శాశ్వత ప్రేరణ" అని, వారి జీవితం గురించి చర్చించే అవకాశం కల్పించినందుకు కార్యక్రమం ఎంతో ప్రాముఖ్యమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సురేష్ బాబు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గిరి ప్రదక్షిణకు భారీగా తరలివచ్చిన భక్తులు



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 14) :** అనంతగిరి ఆధ్యాత్మికతను, ప్రకృతి వనరులను కాపాడుకుందామని హిందూ జనశక్తి అద్యక్షులు లలిత్ కూమార్ పిలుపు నిచ్చారు. ప్రతీ సంవత్సరం హిందూ జనశక్తి ఆద్వర్యంలో నిర్వహించే గిరి ప్రదక్షిణకు అతిథిగా మాణిక్ ప్రభు సంస్థాన్ పీఠాదిపతి బాల మార్తాండ మహారాజ్, శ్రీ జ్ఞానపీఠం మహర్షి సాధూ మహారాజ్ శ్రీ రఘేత్తమా మహారాజ్ గార్లు పాల్గొన్నారు. ఈ పాదయాత్ర 25 కిలోమీటర్ల పాటు కొనసాగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన హిందూ జనశక్తి అద్యక్షులు లలిత్ కూమార్ మాట్లాడుతూ... గత ఆరు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న గిరి ప్రదక్షిణ ను అనంత పద్మనాభ స్వామి ఆలయం అధికారికంగా నిర్వహించక పోవడం బాధాకరమన్నారు. అనంతగిరి కొండలను కాపాడుకోవడం కోసమే ఈ గిరి ప్రదక్షిణను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం మొదలు పెట్టిన గిరి ప్రదక్షిణ రూపకర్తలకు అభినందనలు తెలిపారు. గిరి ప్రదక్షిణం ద్వారా హిందువులలో చైతన్యం తీసుకురావడం ముఖ్య ఉద్దేశమని భక్తితో పాటు ధర్మంపై అవగాహన అవసరమని హిందువులు సంఘటితమై అవసరమైతే ప్రతిదాడులకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. లవ్ జీహాద్ మత మార్పిడి లాంటి ప్రమాదాలను ఎదుర్కోవాలి అంటే కేవలం భక్తి ,భజనలతో పాటు ఎదిరించే తత్వం కూడా హిందువులల్లో పెరగాలి. దర్మం కోసం పోరాటం, త్యాగం అవసరమన్నారు. ఈ సందర్భంగా పరిగి బీజేపీ నాయకులు బూనెటి మారుతీ కిరణ్ మాట్లాడుతూ హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టాలంటే ప్రతి దాడులు అవసరమని అన్నారు. హిందూ దర్మ పోరాటం కోసం తన వంతు ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు.

హిందువులు వ్యాపార అభివృద్ధి, నాయకత్వ ఎదుగుదలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గిరి ప్రదక్షిణ రూపకర్తలు, హిందూ జనశక్తి రాష్ట్ర అద్యక్షులు శ్రీనివాస్ యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద్ రెడ్డి, తాపస్ జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి, టీయూ డబ్ల్యుజే వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింలు హిందూ జనశక్తి జిల్లా అధ్యక్షులు సారా జగన్ శ్రీధర్ రెడ్డి, పాండుగౌడ్,శ్రీదేవి, వివిద హిందూ సంఘాల నాయకులు, పలువురు వ్యాపారులు పాల్గోన్నారు.

# ఎం చేస్తాం పార్టీ గెలిస్తే...

**● విజయోత్సవ సంబరాలకు దూరంగా కీసర కాంగ్రెస్ క్యాడర్**
**● జూబ్లీహిల్స్ బై ఎలెక్షన్స్ గెలుపుపై కీసర పార్టీ క్యాడర్ మౌనం**



**కీసర,మేజర్ న్యూస్, (నవంబర్ 14):** రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ గెలుపు అధికారం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న కీసర కాంగ్రెస్ పార్టీలో చెలనం లేకుండా పోయింది. కనీసం జై కాంగ్రెస్ అనే నినాదాలకు, గెలుపు సంబరాలు చేసే వారే కీసరలో కరువయ్యారు. పేరుకే మండల,గ్రామ శాఖ, మహిళ కమిటీ, ఇందిరమ్మ కమిటీ పదవుల్లో ఉంటూ నా పదవి ఏంటో తెలుసా అంటున్నారు తప్ప పార్టీకి సంబంధించిన ఏ ఒక్క కార్యక్రమంలో పాల్గొనలేదని తెలుస్తుంది. ఈ విషయంలో ప్రతిపక్షాలు హేళన చేస్తున్న కీసర అధికార కాంగ్రెస్ పార్టీ క్యాడర్లో స్పందన కరువవ్వడంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి జూబ్లీహిల్స్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణం బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆయన సతీమణి సునీత పోటీచేసిన ఆ సెట్టింగ్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్ గెలుపొందాడు. కానీ రాష్ట్రమంతా విజయోత్సవ సంబరాలు జరుపుకున్న కీసరలో మాత్రం ఎక్కడ సంబరాలు ఓసే లేకుండా పోయింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఫైర్ బ్రాండ్‌తో తెలంగాణలో దూసుకుపోతున్న ఎందుకో తెలియని నిరాశ కీసర మండలంలోని కాంగ్రెస్ పార్టీలో నెలకొంది. మూడు రంగుల జెండా మాదే అధికార పార్టీ మాదే అని పార్టీ నేతలు చెప్తున్నా పార్టీ నాయకత్వం ఇస్తున్న పిలుపు కు ఎందుకు దూరం ఉంటున్నట్టు స్పష్టంగా కనిపిస్తుంది. మేడ్చల్ నియోజకవర్గానికి ముఖ్య నాయకులుగా మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ వజ్రేశ్ యాదవ్, రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్ లు ఉన్నప్పటికీ పార్టీ క్యాడర్లో ఎందుకో తెలియని నిరాశ నెలకొనట్లు తెలుస్తుంది. రెండున్నర సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కీసర మండలంలో మాత్రం పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు క్యాడర్ ఎందుకో వెనుకడుగు వేస్తున్నట్లు కనిపిస్తుంది. నాటి ఇందిర గాంధీ నుండి నేటి సోనియా గాంధీ వరకు కాంగ్రెస్ పార్టీ కోసం ఓట్లు వేసే ఓటర్లు ఉన్న, పార్టీ నడిపించేందుకు తన భుజాలపై బాధ్యత వేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు. పార్టీని బలంగా చేయాల్సిన కీసర మండల కాంగ్రెస్ పార్టీ నేతలే పార్టీని నీరుగారిచే విధంగా విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించకపోవడంతో భవిష్యత్ కాంగ్రెస్ పార్టీ పరిస్థితి గ్రౌండ్ స్థాయిలో ఏంటని పార్టీ నేతలే బహిరంగ చర్చించుకుంటున్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు...

**● తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ● మండలం లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే**



**యాలాల, మేజర్ న్యూస్ (నవంబరు 14):** రైతులు పండించిన ప్రతీ వరి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని దేవనూర్, సంగెం ఖుర్దు, బెన్నూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలన్నారు.దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. దొడ్డు రకం వారి ధాన్యం క్వింటాల్ కు రూ. 2,389, సన్నాలకు రూ. 2,389 తో పాటు రూ. 500 బోనస్ అందిస్తున్నామని పేర్కొన్నారు.రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రా ల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఆయన కోరారు. రాష్ట్రంలో రైతుల సంక్షేమం,అభివృద్ధి కోసం ప్రభుత్వం అహర్నిశలు పని చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చేర్మెన్ బాల్ రెడ్డి, యాలాల పిఎసిఎస్ సురేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొగులాప్ప,ఖాసీం శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి,హన్మంత్ ముదిరాజ్,ముకుందపూర్ సాయిలు,గురురాజ్ జోషి,మాజీ కోఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా, చెన్నారం అనిల్ కుమార్ గుప్తా,భీమయ్య, మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి,డిసిఎంఎస్ ఐకెపి ఏకలవ్య ఫౌండేషన్,పిఎసిఎస్ అధికారులు రెవిన్యూ సిబ్బంది,స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# బీహార్ ఎన్నికలలో బిజెపి విజయం పట్ల సంబరాలు...



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 14)**
బీహార్ ఎన్నికలలో బిజెపి విజయం పట్ల కుల్కచర్ల మండల అధ్యక్షుడు గుడల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో టపాకులు పేలుస్తూ ఒక్కరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు హాజరై మాట్లాడు తూ... కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు బీహార్ ప్రజలు తిరిగి బిజెపికే పట్టం కట్టారని అన్నారు. రాబోయే రోజులలో దేశవ్యాప్తంగా కమల వికాసం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్, దిశా అడ్వైజరీ కమిటీ మెంబర్ జానకి రామ్ చౌవాన్, జిల్లా కార్యవర్గ సభ్యుడు గాదె మహిపాల్ ముదిరాజ్ మండల నాయకులు మహిపాల్, మల్లేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన ఎస్‌వైఆర్ ఫౌండేషన్ : సామల సందీప్ రెడ్డి



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 14):**
అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం మానవతా కర్తవ్యమని బీఆర్ఎస్ యువ నాయకుడు, ఎస్‌వైఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి తెలిపారు. పోచారం మున్సిపాలిటీలోని అన్నోజిగూడ శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి కాలనీలో మరణించిన సేవ్యనాయక్ అంత్యక్రియల నిమిత్తం నగదు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం ఎస్‌వైఆర్ ఫౌండేషన్ సభ్యులు వారి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా సామల సందీప్ రెడ్డి మాట్లాడుతూ పేదల కష్టాల్లో తోడుగా ఉండటం ఫౌండేషన్ లక్ష్యమని పేర్కొంటూ, సమాజంలో ఎవరైనా ఇబ్బందుల్లో ఉన్నప్పుడు చేయూతనివ్వడం మనందరి బాధ్యత అని అన్నారు. సామాజిక సేవలో ఎస్‌వైఆర్ ఫౌండేషన్ నిరంతరం ముందంజలో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఎస్‌వైఆర్ ఫౌండేషన్ సభ్యులు, టీం ఎస్ఎస్ఆర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు... ఘట్‌కేసర్‌లో పార్టీ శ్రేణుల సంబరాలు



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(నవంబర్, 14) :**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడంతో ఘట్‌కేసర్‌లో పార్టీ శ్రేణులు శుక్రవారం సంబరాలు చేసుకున్నారు. మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన విజయోత్సవ సంబరాల్లో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, నాయకులు కార్యకర్తలు పాల్గొని బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు నాగరాజు ముదిరాజ్, మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవరెడ్డి, నాయకులు బొక్క ప్రభాకర్ రెడ్డి, బర్ల దేవేందర్ ముదిరాజ్, రహీం, వెంకట్ నారాయణ, బొక్క సత్తిరెడ్డి, వేముల గోవర్ధన్ గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విజయంతో హోరెత్తిన సంబరాలు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 14):జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో జల్ పల్లి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ యూసుఫ్ పటేల్ ఆధ్వర్యంలో జల్ పల్లి మున్సిపాలిటీ షాహినగర్ లో బాణాసంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా యూసుఫ్ పటేల్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని అన్నారు. ప్రజల సంక్షేమం కోరుకునే కాంగ్రెస్ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించారని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోసయ్యద్ అబ్దుల్ రౌఫ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 14)ః చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన వార్డు శివారులో ఉన్న సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత తొలి ప్రధాన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించారు. విద్యార్థులు పలు సాంస్కృతి కార్యక్రమాలతో పలువురుని అలరించారు. విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు తల్లిదండ్రులు కలలను నిజం చేయాలని పాఠశాల డైరెక్టర్ అత్తెల్లి శశిపాల్‌రెడ్డి, ప్రిన్సిపల్ రెహానా సూచించారు. ఈకార్యక్రమంలో పాత్రికేయులు రాజశేఖర్‌రెడ్డి, రాకేష్, రమేష్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## కేశంపేటలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 14): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల కేశంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్ అధ్వర్యంలో పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ప్రధాన కూడలిలో నాయకులు నవీన్‌యాదవ్ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బాణాసంచాలు కాల్చి వేడుకలు నిర్వహించారు. జై కాంగ్రెస్..జై జై కాంగ్రెస్ అంటూ నినాదాలతో నాయకులు, కార్యకర్తలు హోరెత్తించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ భాస్కర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రాణి, బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అనసూయమ్మ, నాయకులు కరుణాకర్‌రెడ్డి, రావుల పెంటయ్య ముదిరాజ్, తుమ్మల గోపాల్ ముదిరాజ్, ప్రకాష్‌గౌడ్, విజయరెడ్డి, నర్సింహ్మా, భీమయ్యలతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుక్కల బెడద పరిష్కరించాలని వినతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 14)ః చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో కుక్కల బెడదతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని బీజేపీ మున్సిపాల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి అన్నారు. కుక్కల బెడద పరిష్కరించాలని శుక్రవారం మున్సిపల్ వెంకటేశం వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కుక్కల బెడదతో ఎలాంటి ప్రమాదం జరగముందే మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. చిన్నారులు, వృద్దులు రోడ్లపైకి రావాలంటేనే భయపడుతున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని, వెంటనే అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్, నాయకులు ఆశోక్, శ్రీకాంత్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, అభిలాష్‌రెడ్డి, పాగా వెంకటేష్, గణేష్, చాకలి శ్రీనివాస్, మిట్టు, శివ తదితరులు ఉన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చిన ప్రభుత్వం

### -ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 14)ః పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల పరిధిలోని గుండాల గ్రామంలో మంగలి లక్ష్మమ్మ నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. పేద ప్రజల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేదలకు అనేక సంక్షేమాభివృద్ధి ఫలాలు అందుతున్నాయన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల, ముడిమ్యాల, గుండాల సొసైటీ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, నక్క బుచ్చిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచులు దావల్గారి గోపాల్‌రెడ్డి, పడాల ప్రభాకర్, గణేష్, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ బ్యాగరి రాములు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## దేశంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగు

★బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి

★బీహార్‌లో ఎన్‌డీఏ విజయం బీజేపీ సంబరం



కందుకూరు,మేజర్‌న్యూస్(నవంబర్ 14):దేశంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగు కావడం ఖాయమని బీజేపీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి అన్నారు.బీహార్‌లో ఎన్‌డీఏ భారీ విజయం సాధించడంతో శుక్రవారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించి మిఠాయిలు పంచారు. బీహార్‌లో కాంగ్రెస్ పార్టీకి ఫలితాలు చెంపపెట్టు లాంటిదని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిట్ట రాజేందర్‌రెడ్డి, పున్న భిక్షపతి, కొంతం జంగారెడ్డి, సోమరాజు వెంకటేష్, ప్రధానకార్యదర్శులు చిలుకల రఘునందన్, గౌర ప్రభాకర్,నాయకులు సురసాని భూమిరెడ్డి, కళ్లెం చెన్నారెడ్డి, సామల దయాకర్‌రెడ్డి, భానుప్రకాష్, వెంకట్‌రెడ్డి,డిల్లీ అనిల్, తాళ్ల నరేందర్, సాయి, అనంత్, తదితరులు పాల్గొన్నారు.

## పర్మన్న ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చేయూత

### -ట్రస్ట్ చైర్మెన్ పెద్దోళ్ల దయాకర్




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 14)ః బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని రామన్నగూడ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పర్మన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మెన్ పెద్దోళ్ల దయాకర్ స్పోర్ట్స్ యూనిఫాం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పేద విద్యార్థులకు ప్రతి ఒక్కరు చేయూతానందించాలని సూచించారు. పర్మన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతులుగా ఎదగాలని సూచించారు.పాఠశాల పెంయింటింగ్ కోసం పెద్దోళ్ల గోపాల్ రూ.11వేలు, పెద్దోళ్ల సుదర్శన్ రూ.11వేలు, పెద్దోళ్ల ప్రభాకర్ రూ.10వేలు, మంగలి యాదగిరి రూ.10వేలు అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మంగలి యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ సుదర్శన్, అయ్యప్పస్వాములు తిరుపతిరెడ్డి, సుబుద్ది, గాంధీ, సురేందర్‌రెడ్డి, కృష్ణ, మహేందర్‌రెడ్డి, దామోదర్, శ్రీకాంత్, శ్రీశైలం, పెద్దోళ్ల మల్లయ్య, గోపాల్, తదితరులు ఉన్నారు.

## జూబ్లీహిల్స్ విజయంపైఅంబరాన్నంటిన కాంగ్రెస్ సంబరాలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 14)జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీ తో విజయం సాధించడం తో కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం అమనగల్లు పట్టణకేంద్రాలో సంబరాలు జరుపుకున్నారు. ఫలితం వెలువడిన వెంటనే వారు జాతీయ రహదారిపై బాణ సంచాలను కాల్చి, స్వీట్లు తినిపించుకొని నృత్యాలు చేస్తూ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి,కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా నినాదాలు చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజా పాలన లో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, అందుకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలే నిదర్శనమని పేర్కొన్నారు. కార్యక్రమాలలో నాయకులు శ్రీశైలం, ఖలీల్, ఖాదర్ ఖాద్రి, ఖాదర్, బాబా, విజయ్, సురేష్ నాయక్,కాలే మల్లయ్య, శ్రీకాంత్, బాబా, రాఘవేందర్, నాసర్,కుమార్ గౌడ్, కళ్యాణ్ ,రాజేష్, జహంగీర్ బాబా, మల్లేష్, ఇమ్రాన్, బోసు రవి, రాజు, రఫీ, జగదీష్, కృష్ణ నాయక్, గోపాల్, హరిలాల్, కొండల్ రెడ్డి, కృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



కందుకూరు, మేజర్‌న్యూస్( నవంబర్ 14): మాజీ ప్రధానమంత్రి జవహార్‌లాల్ నెహ్రూ జయంతిని సందర్భంగా మండలంలోని బాచుపల్లి పాఠశాలలోశుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహించి స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు.డీఈవోగా సీహెచ్ మౌనిక,ఎంఈవోగా దీపిక,ప్రధానోపాధ్యాయురాలుగా రిషి,ఇతర విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి బోధన చేశారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు కె.రవి మాట్లాడుతూ...నేటి బాలలు రేపటి పౌరులని, రేపటి సమాజాన్ని నిర్మించడానికి పాఠశాలలే ముఖ్యపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.నేడు విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని దానికి అనుగుణంగా సాగాలని, రేపటి భవిష్యత్ మీ చేతుల్లో ఉందని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్.జంగయ్య,జి.రమేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో విజయంపై కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు..



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 14):** హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందడంతో కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు. కుల్కచర్ల ప్రధాన చౌరస్తాలో టపాకాయలు పేలిచారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్భంగా డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, పీఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీని జూబ్లీహిల్స్‌లో భారీ మెజారిటీతో గెలిపించాయని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తెలంగాణ మరింత అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మండల నాయకులు జోగు వెంకటయ్య గౌడ్, వెంకటయ్య గౌడ్, కృష్ణారెడ్డి, ఆనందం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామచంద్రయ్య, భరత్ కుమార్ రెడ్డి, రాంచందర్ నాయక్, వెంకటయ్య, యువ నాయకులు మోత్కూరు వెంకటేష్, కొమ్ము శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాల్యం మానవ జీవితంలో అమూల్య వరం

**- మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి**



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 14): పిల్లలే ప్రతి ఇంటి వెలుగు, సమాజానికి భవిష్యత్ నాయకులు అని పోచారం మున్సిపాలిటీ 9వ వార్డు మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న బాల్ రెడ్డి ముందుగా సరస్వతి దేవి విగ్రహానికి పూజలు చేసి, అనంతరం నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తరువాత క్విజ్ కాంపిటీషన్‌లో గెలుపొందిన విద్యార్థులకు స్వయంగా బహుమతులు అందజేశారు. బాల్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల అమాయకపు నవ్వులు, పసితనం, పరిశుభ్రమైన మనసులు ప్రతి ఇంటికి ఆనందాన్ని పంచు తాయని అన్నారు. చిన్నప్పుడే మంచి విలువలను అలవర్చుకుంటే పెద్దయ్యాక ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని సూచించారు. జవహర్‌లాల్ నెహ్రూ జయంతినాడే బాలల దినోత్సవం జరుపు కోవడం ఎంతో అర్థవంతమని గుర్తుచేశారు. పిల్లలు దేశ భవిష్యత్తని, వారికి విద్యతో పాటు మానవతా విలువలు, నైపుణ్యాలు అందించేందుకు సమాజం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటిని ఆనందంతో ముంచెత్తే చిన్నారులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నవీన ఆదర్శలో బాలల దినోత్సవం



కొడంగల్, మేజర్‌న్యూస్ ( నవంబరు 14): కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత తొలి ప్రధాని దివంగత జవహర్‌లాల్ నెహ్రు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డి.వి.నరేశ్‌రాజ్ మాట్లాడుతూ నేటి బాలలే, రేపటి పౌరులని, విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన తదితర పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు డి.వెంకటయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయురాలు శీలాదేవి, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రోటర్ డ్యామ్

**ఇంటర్నేషనల్ స్కూల్ ఆరోహణ్ వార్షికోత్సవం**



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(నవంబర్, 15):** చౌదరిగూడ విజయపురి కాలనీలోని రోటర్ డ్యామ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆరోహణ్ వార్షికోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజువల్ ఆర్ట్ ట్రైనర్ గీత భాస్కర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జోస్ పాల్ మేరో, స్కూల్ చైర్మన్ మందడి విజయ సింహారెడ్డి, డైరెక్టర్ జి. శ్వేతారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు కే. రూపా రెడ్డి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. చిన్నారుల ఆటపాటలు, నృత్య ప్రదర్శన లు, పురాణ పౌరాణిక నాటకాల తో పాటు దేశభక్తిని నింపే ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





72 అఖిల భారత సహకార వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారోత్సవాలు పురస్కరించుకుని కీసర సంఘ కార్యాలయం ఆవరణలో చైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా సహకార పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చెర్మన్ పన్నాల బుచ్చి రెడ్డి, డైరెక్టర్లు మాలోత్ ధర్మ, ఎం. మల్లేష్, కందాడి పొచ్చి రెడ్డి, కె. చిన్న అంజి రెడ్డి, సి.ఈ.ఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....
కీసర,మేజర్ న్యూస్,(నవంబర్ 14)

మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల

## రాకొండలో బాలల దినోత్సవం



**దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 14):** మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల రాకొండలో బాలల దినోత్సవం జరుపుకున్నారు. భారతదేశ మొదటి ప్రధానమంత్రి అయిన పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన శుభ సందర్భంగా బాలల దినోత్సవం కార్యక్రమాన్ని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలరాకొండలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యార్థులు ఉపాధ్యాయులుగా ప్రధానోపాధ్యాయులుగా మండల విద్యాధికారిగా జిల్లా విద్యాధికారిగా వారి బాధ్యతలను నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు పాటలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘుపతి రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా భారత బావి పౌరులుగా ఉన్నత సమాజానికి రూపకర్తలుగా పేర్కొన్నారు. విద్యార్థులకు బాలల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చెన్నయ్య, క్రాంతి కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు

## తాండూరు టౌన్‌లో ఉన్న సమస్యల పరిష్కారంకు అందరం కలిసి పనిచేద్దాం...

- వార్డుల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
- కమిషనర్ యాదగిరి వెల్లడి




తాండూరు,మేజర్ న్యూస్ (నవంబర్ 14):తాండూరు మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో నెలకొని ఉన్న పలు సమస్యల పరిష్కారం కోసం అందరం కలిసి ముందుకు సాగుదాం అని తాండూరు మున్సిపల్ కమిషనర్ యాదగిరి పేర్కొన్నారు. తాండూరు మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నాడు పలు విభాగాల అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆయా వార్డుల కు చెందిన అధికారులు తమ తమ వార్డులల్లో తిరుగుతూ సమస్య లను గుర్తించి పరిష్కారం చేయాలి అని అన్నారు. మంచి నీటి సరఫరా, మురుగు కాల్వలు, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టిపెట్టాలి అని పేర్కొన్నారు. మున్సిపల్ ఆదాయం పెంపునకు బిల్ కలెక్టర్లు దృష్టిసారించాలి అని అన్నారు. శనిటరీ ఇన్స్పెక్టర్ లు వార్డు వార్డు తిరుగుతూ ఎక్కడ చెత్త చెదారం లేకుండా చూడాలి అని అన్నారు. అలాగే ఉదయం పూట కమిషనర్ సిబ్బందితో కలిసి శాంతి నగర్ పరిసర ప్రాంతాలలో పర్యటించారు. ఈ కార్యక్రమాలల్లో మున్సిపల్ డీఈ ఈ మణిపాల్, శనిటరీ ఇన్స్పెక్టర్ ఉమేష్ కుమార్, వెంకటయ్య, ఆర్ఐ రాములు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం చారిత్రాత్మక విజయం

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 14)జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం చారిత్రాత్మక విజయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అపూర్వ విజయాన్ని కట్టబెట్టిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలుపుతు విజయం కోసం కృషిచేసిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికలోఘన విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు అభినందనలు తెలిపారు. రెండేళ్ల ప్రజాపాలన కు ప్రజలిచ్చిన తీర్పు అని, ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు కట్టిన పట్టం ఈ విజయం అని పేర్కొన్నారు. రాజకీయాలలో గెలుపోటములు సహజం అన్న విషయాన్ని గ్రహించి బిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర అభివృద్ధి కి సహకరించాలని సూచించారు.

## దారి తప్పుతున్న మహమ్మారి ఆ గంజాయికి బానిసలు అవుతున్నా యువతకు ఈ పాట కనువిప్పు కావాలి : హీరోయిన్ ఆమని

- కెమెరా స్టార్ట్ కొట్టి షూటింగ్ ప్రారంభించిన
- ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం...
- మాభూమి సినిమా డైరెక్టర్ బి నర్సింగ్ రావు....
- శిశు సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి...
- ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వల సుజాత..



మొయినాబాద్ మేజర్ న్యూస్.. నవంబర్ (14) విలువైన జీవితాలను కాపాడుకుందాం మామమ్మారి గంజాయి డ్రగ్స్ కి దూరం అవుదాం కొడుకుల్లారా బిడ్డలారా దారి తప్పుతున్న ఆ మహంకారి గంజాయికి బానిసలు అవుతున్నారు అంటూ భాషా సంస్కృత శాఖ ఆధ్వర్యంలో రచన నేర్నాల కిషోర్ గానం రమాదేవి పాటను షూటింగ్ మొయినాబాద్ మున్సిపాలిటీ హిమత్ నగర్




చైతన్య డిమ్ యూనివర్సిటీలో శుక్రవారం నాడు షూటింగ్ నిర్వహించారు ప్రాంగణమంతా విద్యార్థులతో సందడిగా కోలాహలంగా ఏర్పడింది. ముందుగా ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం క్లాప్స్ కొట్టగా మా భూమి డైరెక్టర్ బి నర్సింగ్ రావు కెమెరా ఆన్ చేసి షూటింగ్ ప్రారంభించారు నటి ఆమని అద్భుతంగా తన పర్ఫామెన్స్ చూపించారు నేటి సమాజంలో యువత చెడు వ్యసనాలకు బానిసలై చదువులను మధ్యలో మానేస్తూ గంజాయి డ్రగ్స్ అలవాటై విలువైన జీవితాలను మధ్యలోనే ఆపేయడం బాధాకరమని నేటి సమాజానికి ఇలాంటి సాహిత్యంతో కూడుకున్న పాటలు భవిష్యత్ తరాల విద్యార్థులను ప్రోత్సహించే విధంగా ఈ పాట భవిష్యత్తులో అందరినీ ఆలోచింప చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో చైతన్య డ్రీమ్ యూనివర్సిటీ చైర్మన్ పురుషోత్తం రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ కుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు, , ప్రైవేటు ఉద్యోగ సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టం సంపత్ కుమార్, కళాకారులు తదితరులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు హైదర్ షాకోట్‌లో సంబరాలు



గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 14)ఉత్కంఠంగా కొనసాగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందడంతో. హైదర్ షాకోట్ గ్రామంలో టపాసులను కాల్చి సంబరాలు చేసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు టింకు రెడ్డి తదితరులు.

## గండిపేట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ దాడులు



గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 14) నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని గండిపేట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో శుక్రవారం ఏసీబీ దాడులు నిర్వహించారు. పలు డాక్యుమెంట్లను స్వాధీనం చే సుకోవ డంతోపాటు. డాక్యుమెంట్ రైటర్లను విచారిస్తున్న అధికారులు. సబ్ రిజిస్ట్రార్ సెలవులో ఉండడం గమనార్హం . అర్ధరాత్రి వరకు సోదాల నిర్వహించిన ఏసీబీ అధికారులు. ఈమధ్య కాలంలో గండిపేట్ మండలంలోని ప్రభుత్వ కార్యాలయం పై ఏసీబీ దాడులు జరగడంతో అధికారుల గుండెల్లో రైలు పరిగెడుతున్నాయి. రెండు నెలల క్రితం నార్సింగి మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ అధికారి మణిహారికను పట్టుకోగా. తాజాగా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సోదాలు నిర్వహించడంతో ప్రభుత్వ ఉద్యోగస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. కొన్ని కార్యాలయాలలో ఉద్యోగస్తులు అనారోగ్య సమస్య లను సాకుగా చూపి దీర్ఘకాలిక సెలవులను పెడుతున్నారు.



మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో సామాజిక సంఘుకర్త గనాటే రాజు చిన్నారులతో కలిసి ఆట పాటలు నిర్వహించారు. అనంతరం చిన్నారులకు స్వీట్స్ పంచి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ. నేటి బాలలే రేపటి పౌరులని, ప్రతి తల్లిదండ్రి తమ చిన్నారులకు మంచి అలవాట్లు నేర్పించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అలాగే చిన్నారులు తమ తల్లిదండ్రులు, గురువుల పట్ల బాధ్యతగా వ్యవహరించి, ఉన్నత స్థాయికి చేరాలని చిన్నారులను ఆశీర్వదించారు. జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 14):

# ప్రజల ఆశీస్సులు కాంగ్రెస్‌కే

### జూబ్లీహిల్స్ గెలుపు ప్రభుత్వ అభివృద్ధి పనులకు నిదర్శనం - కొంగరి లింగమయ్య



యాచారం, మేజర్ న్యూస్ ( నవంబర్ 14): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అధిక మెజార్టీతో గెలుపొందిన విషయం తెలుసుకున్న మండల కేంద్రంలోని కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం ప్రధాన కూడల్లలో సంతోషంతో బాణ సంచాలు కాల్చి, నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నందివనపర్తి కాంగ్రెస్ నాయకుడు కొంగరి లింగమయ్య మాట్లాడుతూ...ప్రజల ఆశీస్సులు కాంగ్రెస్ కే ఉన్నాయని, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజలకు అందుతున్నాయి అని అనడానికి జూబ్లీహిల్స్ గెలుపే నిదర్శనమని అన్నారు. ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ శక్తికి మించి పనిచేస్తుందని, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు నడుస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సమస్యలు లేని తెలంగాణ నిర్మితమవుతుందని, దేశంలో అగ్రగామిగా రాష్ట్రము నిలిచేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పట్టు వీడని విక్రమార్కుడుగా జూబ్లీహిల్స్ బరిలో నిలిచి, విజయాన్ని కైవసం చేసుకున్న నవీన్ యాదవ్ స్ఫూర్తి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అధిక మెజార్టీ రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ గెలుపులో పాలుపంచుకున్న జూబ్లీహిల్స్ ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం నాయకులు



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( నవంబర్ 14) :జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన సందర్భంగా రంగారెడ్డి, హైదరాబాదు జిల్లాలకు చెందిన తెలంగాణ ఉద్యమకారులు ఫోరం నాయకులు నవీన్ యాదవ్ ను ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్చంతో అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులు ఇంద్ర కుమార్, జెనిగె విష్ణువర్ధన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కారింగ్ నరేందర్ గౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి, సామల మాణిక్యం, వి.మోహన్ చారి, మేడి బాయ్ జగన్, ఐలయ్య కుర్మా, గరిగ శివ గౌడ్, వినోద్ కుమార్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు నాయకులు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 14) ఆమనగల్లు పట్టణానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు, బిజెపి నాయకుడు జంతుక సంధ్య జానయ్య ల నూతన గృహప్రవేశ కార్యక్రమం శుక్రవారం ఆమనగల్లులో ఘనంగా నిర్వహించారు. గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వసుపుల జంగయ్య లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహంలో నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం శరీర దారుఢ్యం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 14) క్రీడలతో మానసిక ఉల్లాసం, శరీర దారుఢ్యం, మనశ్శాంతి సాధ్యమని ప్రముఖ సంఘ సేవకులు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు పాపిశెట్టి రాము చెప్పారు. శుక్రవారం కల్వకుర్తి బాలుర ఉన్నత పాఠశాల మైదానంలోఅత్య పాత్య అసోసియేషన్ ఆధ్వర్యంలో 9 వ మెన్ ఉమెన్ సీనియర్ అత్య పాత్య ఫెడరేషన్ నేషనల్ ఛాంపియన్షిప్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తొలిసారిగా కల్వకుర్తి నియోజకవర్గం లో జాతీయస్థాయి క్రీడలు నిర్వహించడం అందులో సుమారు 18 రాష్ట్రాల నుంచి క్రీడాకారులు పాల్గొనడం సంతోషకరం అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, దేహ దారుఢ్యం, మనశ్శాంతి, ఆరోగ్యం సాధ్యమన్నారు. క్రీడలను స్నేహపూర్వక వాతావరణం లో ఆడి విజయవంతం చేయాలని ఆయన క్రీడాకారులకు సూచించారు. కార్యక్రమంలో. శృతిలయ కల్చర్ అకాడమీ చైర్మన్ చిత్తరంజన్ దాస్, అత్య పాత్య అసోసియేషన్ సభ్యులు, ఆర్గనైజర్స్ అంజి, పరమేష్ , వివిధ పార్టీల నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి శారదా విద్యా నికేతన్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 14) నార్సింగిలోని నాగార్జున గ్రూప్ ఆఫ్ స్కూల్స్ శారద విద్యానికేతన్ పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కౌన్సిలర్ ఉషారాణి పాల్గొన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా శారదా నికేతన్ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలు నీరజ చాచా నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థుల తో ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ నిర్వహించడంతోపాటు. స్వాతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్తలు, సంఘ సేవకులు, హిందూ దేవతల వేషధారణలు ధరించి విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శనను ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పండెంట్ పూర్ణిమ భరత్ కుమార్ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ ఆకస్మిక దాడులు

**● 10 మంది డాక్యుమెంట్ రైటర్లు, ఏజెంట్లు అదుపులో 90% రిజిస్ట్రేషన్లు ఏజెంట్ల ద్వారానే? భూ యజమానుల ఆందోళన ● దస్తవేజులకు వేల రూపాయల వసూళ్లు.. అసలు డబ్బులు ఎవరికి?**



మేడ్చల్, మేజర్ న్యూస్, నవంబర్, 14):
మేడ్చల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి జరుగుతున్నట్లు వచ్చిన పలు ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ అధికారులు మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. గత మూడు రోజులుగా




కార్యాలయంపై నిఘా పెట్టిన ఏసీబీ బృందం, డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో 15 మంది అధికారులతో మధ్యాహ్నం 3.30 గంటలకు కార్యాలయంలోకి దూసుకెళ్లింది.

దాడుల సమయంలో కార్యాలయంలో 10 మంది డాక్యుమెంట్ రైటర్లు, ఏజెంట్లు తిరుగుతూ ఉండటాన్ని గుర్తించిన అధికారులు వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన ప్రజలకే కార్యాలయంలో ఉండే అనుమతి ఉండగా, ఏజెంట్లు%-%రైటర్లు కార్యాలయం మొత్తాన్ని ఆక్రమించుకోవడం అధికారులు అనుమానాస్పదంగా భావించారు.

ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీధర్ మాట్లాడుతూ,..
"రైటర్లు, ఏజెంట్ల వద్ద రిజిస్ట్రేషన్ పత్రాలు మాత్రమే లభించాయి. ఎలాంటి డబ్బులు స్వాధీనం కాలేదు.




సంబంధిత డాక్యుమెంట్ యజమానులను పిలిపించి వారి స్టేట్మెంట్లు రికార్డ్ చేస్తాం. ప్రస్తుతం పది మందిని విచారణలో ఉంచాం" అని తెలిపారు.

మరోవైపు భూములు, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకున్న యజమానులు మాట్లాడుతూ,..
మేడ్చల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో 90శాతం రిజిస్ట్రేషన్లు ఏజెంట్ల ద్వారానే జరుగుతున్నాయి, నేరుగా వెళ్లితే పని కష్టమేనని, గ్రామ కంఠాల రిజిస్ట్రేషన్లలో దస్తవేజుకు రూ.3 వేల నుంచి 10 వేల రూ. ల వరకు వసూళ్లు జరుగుతున్నాయి అని ఆరోపించారు. ఈ డబ్బులు నేరుగా అధికారులకే వెళ్తున్నాయా? లేక ఏజెంట్లు స్వయంగా వసూలు చేస్తున్నారా? అన్న అంశంపై స్పష్టత అవసరమని వాపోయారు.ఏసీబీ అధికారులు ఈ వ్యవహారంపై లోతైన విచారణ కొనసాగిస్తున్నారు.

## 102 వాహన సేవలను సద్వినియోగం చేసుకోవాలి..

**● మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్**



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 14)** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళల కోసం ఏర్పాటు చేసిన అమ్మఒడి-102 వాహన సదుపాయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్,డాక్టర్ మాధురి 102 వాహన పైలట్ శావుకు ప్రభాకర్ అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల మహిళల కోసం 102 వాహనాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గర్భిణులు డెలివరీ కంటే ముందు ఆస్పత్రిలో చెకప్ కోసం, ఆరోగ్య మహిళలకు, అలాగే నెలవారి టీకాలకు కోసం, డెలివరీ తర్వాత తల్లి బిడ్డలను సురక్షితంగా ఇంటికి చేర్చేందుకు ఈ ఉచిత వాహనాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆయా గ్రామాల ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



**కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 14):** భారత తొలి ప్రధాని దివంగత జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం కొడంగల్ పట్టణంలోని శ్రీ నేతాజీ విద్యాభవన్‌లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అభిలాష్‌రెడ్డి, ఉపాధ్యాయులు మాట్లాడుతూ నేటి బాలలే, రేపటి భావి భారత పౌరులు అన్నారు. నేటి సమాజంలో విద్యార్థులను చెడు మార్గం వైపు ఉసిగొల్పుతున్న మొబైల్ ఫోన్‌లకు దూరంగా ఉండాలని తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు, వేషాధారణలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## తాండూరు డీఎస్పీ నర్సింగ్ యాదయ్యకు – పెద్దేముల్ నాయకులు సన్మానం



డీఎస్పీకి సన్మానం చేస్తున్న నాయకులు

పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 14)ః
తాండూరు సభ్ డివిజన్ నూతన డీఎస్పీగ పదవి బాద్యతదలు చేపట్టిన నర్సింగ్ యాదయ్యను శుక్రవారం పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి, పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం డైరక్టర్ కోహీర్ రవిశంకర్, పెద్దేముల్ గ్రామ రైతు ముజీప్‌తో పాటు పలువురు శాలువతో ఘనంగా సన్మానం చేశారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక విజయం చారిత్రత్మకం

**● వికారాబాద్ పట్టణ అధ్యక్షులు అర్థ. సుధాకర్ రెడ్డి**



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 14)ః**
జూబ్లీహిల్స్ ఉపఎన్నిక విజయం చారిత్రత్మకం అని పట్టణ అధ్యక్షులు అర్థ. సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు చేశారు.

ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి నాయకులు కార్యకర్తలు ప్రజలకు మిఠాయిలు తిన్పించరు ఈ విజయంతో కాంగ్రెస్ పార్టీ లో జోష్ నింపిందని బీఆర్ఎస్ ఎన్ని ప్రయత్నలు చేసిన ప్రజలు వారి మాటలను విశ్వశించలేకపోయారని తెలిపారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

**● పిల్లలకు ఆనందకరమైన బాల్యం కల్పించాలి**



**దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 14)ః** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దోమలో బాలల దినోత్సవం పురస్కరించుకొని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. పదవ తరగతి విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా అధికారులుగా అనధికారులుగా ఉపాధ్యాయులుగా విభిన్న పాత్రలను పోషించి మెప్పించారు. ఆయా వృత్తులలోని ,పదవులలోని సాధక బా దకాలను తెలుసుకున్నారు. ప్రధానోపాధ్యాయులుఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ... బాల్యం చాలా అమూల్య మైనదని ఆ బాల్యాన్ని ఒక చక్కని ప్రణాళికతో ప్రారంభించుకుని ఆనందకరమైన బాల్యం గడుపుతూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. శాంతి దూతగా పేరుపొందిన పండిట్ జవహర్లాల్ నెహ్రూ గురించి తెలియచేశారు. విద్యార్థులు చక్కని సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మల్కాపురం సునంద, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్ మండల రైతులకు రుణమాఫీ ఎప్పుడు చేయిస్తారు..

**● మండల కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించిన మండల బిజెపి మాజీ అధ్యక్షుడు ప్రవీణ్ రావు**



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(నవంబర్, 14):** ఘట్‌కేసర్ మండలంలోని రైతులకు రుణమాఫీ ఎందుకు జరగడం లేదని మండల బిజెపి మాజీ అధ్యక్షుడు చలువాది ప్రవీణ్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూఉప ఎన్నికల్లో గెలుపుపై సంబరాలు జరుపుకుంటున్న ఘట్‌కేసర్ కాంగ్రెస్ శ్రేణులుమండలంలోని వెయ్యి మందికి పై గల రైతులకు రుణమాఫీ జరగకపోవడంపై ఎందుకు పట్టించుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ముందుగా రైతుల రుణమాఫీ జరిగే విధంగా కృషి చేయాలని ఆయన హితువు పలికారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు...



**చౌడాపూర్,మేజర్ న్యూస్ (నవంబర్ 14):** చౌడాపూర్ మండల కేంద్రంలోని పూర్వ ప్రాథమిక పాఠశాల అయిన అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ కల్పన ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చౌడాపూర్ మండల నూతన తహసిల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..... బాలల దినోత్సవం సందర్భంగా భారతదేశంలోని పిల్లల హక్కులు, విద్య మరియు సంక్షేమం గురించి అవగాహన పెంచడానికి బాలల దినోత్సవాన్ని ప్రతి పాఠశాలలో జరపడం సంతోషించదగ్గ విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌడపూర్ మండల డిప్యూటీ తహసిల్దార్,అంగన్వాడి సిబ్బంది,పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

